# ప్రేమ పంచి చూడు

- కె.శ్రీలక్ష్మీశైలజ

**స్కూ**ల్లో భోజనం గంట మ్రోగింది. పిల్లలు ఎంతో ఉత్సాహంగా అరుస్తూ టిఫిన్ బాక్స్, వాటర్ బాటిల్ పట్టుకుని ఖాళీ స్థలం వైపుకి పరుగులెత్తుతున్నారు. 'నిర్మల! టిఫిన్ ఏం తెచ్చావు!" అని అడిగింది. తన టిఫిన్ బాక్స్ ఓపెన్ చేస్తూ. "నాది హల్వా! మరి నీది?" "నాది చూడు" అంది హర్షిత "అరె ఈరోజు కూడ నువ్వు ఎగ్ తెచ్చావు. మీ మమ్మీ టిఫిన్ ఏమి చెయ్యలేదా! "అని అడిగింది హల్వా తింటూ "మా మమ్మీ మా అమ్మమ్మగారింటికి వెళ్ళింది. మా డాడీ ఎగ్ బాయిల్ చేసి ఇచ్చారు" అంది హర్షిత. "నిన్న ఎగ్ బాయిల్! ఈ రోజు ఎగ్ బాయిల్! బోర్ వెయ్యదు." "ఏం చేసింది డాడీకి ఆమ్లెట్ వేసి ఇచ్చేందుకు టైమ్ ఉండదుమరి. ఆఫీసు, మీటింగులు కదా!" అంది హర్షిత.

"మా మమ్మీ కూడ ఎప్పుడు మా అమ్మమ్మగారి ఇంట్లోనే ఉంటుంది. వెరీ బ్యాడ్ కదూ!" అంది నిర్మల. "అవును నాకు ఇష్టం ఉండదు. అందుకే నేను వెళ్ళను. కాని ఏం చేసేది మా మమ్మీకి వాళ్ళ మమ్మీ అంటే చాల ఇష్టం అందుకే డాడీతో పోట్లాడి మరి వెళ్ళిపోతుంది. నాకు భలే దుఃఖం వస్తుంది నాకు మమ్మీ డాడీ ఇద్దరుతో కలిసి ఉండాలి అని ఉంటుంది." ఏడుస్తూ అంది హర్షిత. "అరె అరె ఏడవకు! దా నువ్వు టిఫిన్ తిన లేదు కదా! ఇంకా! నేను నోట్లో పెడతాను. చక చకతినేయ్యి. ఏది ఆఁ అను" "ఆఁ! అది అలాగూ!" అంటూ నిర్మల హర్షిత నోట్లో ఎగ్‌ని పెట్టింది. ఇంతలో బెల్ కొట్టారు. హర్షిత ప్రేమతో నిర్మలకేసి చూసి "థ్యాంక్స్ నిర్మల!" అంది "సరే సరే! పద పద!" అంటూ హర్షితని లాక్కుని క్లాసులోకి లాక్కుపోయింది. ఒక రోజు హర్షిత ఎంతో దిగులుగా స్కూలుకి వచ్చింది. నిర్మల ఎంత అడిగిన కారణం చెప్పలేదు. రెండు రోజులు ముభావంగా ఉంది హర్షిత. మూడో రోజు నవ్వుతూ వచ్చిన హర్షితని చూసి ఎంతో సంతోషించింది నిర్మల. "ఏయ్ హర్షి! ఎందుకే రెండు రోజుల నుంచి శాడ్‌గా ఉన్నావ్. ఎంత బాధ వేసిందో తెలుసా" అంది నిర్మల. "ఏమి లేదు నిమ్మి డాడీకి ఒంట్లో బాగుండలేదు. హెవీ వర్క్ లోడ్ మూలంగా బాగా జ్వరం వచ్చింది. అందుకే అలా ఉన్నాను" అంది. హర్షిత. "ఓ! నేను ఎంత భయపడ్డనో తెలుసా! సరే వదిలెయ్యి. ఇప్పుడు ఎలా ఉంది అంకుల్‌కి" అంది హర్షిత "నిన్న డాక్టరు ఫర్వాలేదు. జ్వరం తగ్గింది అన్నారు. ఇప్పుడు బాగానే ఉంది. నాకు కూడ జ్వరం వచ్చినట్లుగా అనిపిస్తోంది. అందుకే టాబెలెట్స్ తెచ్చుకున్నాను చూడు" అని చూపించింది హర్షిత. "అయ్యే ఇన్నా!" అని అడిగింది నిర్మల. 'రోజు పగలు, రాత్రి వేసుకోవాలికదా!" అంది హర్షిత "ఎందుకు స్కూలుకి తీసుకువచ్చావు ఇన్ని టాబెలెట్స్ టీచర్ చూశారు అంటే తిడతారు" అంది నిర్మల. "నీకు చూపిద్దాం అని" అని జవాబిచ్చింది హర్షిత. "ఓహో" అని తన బుక్‌కేసి దృష్టి మరల్చింది నిర్మల. "నిర్మి! నీకు ఒక లెటర్ రాశాను. ఇంటికి వెళ్ళి చదువు. ఇక్కడ విప్పదు. ప్రామిస్" అంది హర్షిత. "నాకా! నాకెందుకు లెటర్. మనం రోజు కలుసుకుంటున్నాం కదా!" అంది ఆశ్చర్యంగా నిర్మల. "భలే మజాగా ఉంటుంది లెటర్ రాస్తే అందుకే రాశాను. ఇంటికి వెళ్ళి చదువుతావు కదూ అని అడిగింది హర్షిత నవ్వుతూ. "ఓ! తప్పకుండా?" అంది నిర్మల హర్షిత చెయ్యి పట్టుకుని, ఇంతలో టీచర్ రావటం అందరూ ఎవ్వరి పనుల్లో వాళ్ళు నిమగ్నమయ్యారు. హర్షిత నుంచుని "మేడమ్! మే ఐ హావ్ సమ్ వాటర్" అని అడిగింది. టీచర్ చిరాకు పడుతుంది. హర్షిత అక్కడే నుంచోవటం చూసి "ఓ.కె. దిస్ ఇజ్ ది లాస్ట్ టైమ్ డోంట్ ఆస్క్ యాగ్యెన్ లైక్ దిస్." అంది అంతే హర్షిత గబగబ క్లాస్ బయటకి నడిచింది.

కాంచన భోరున ఏడుస్తోంది. పక్కనే ఈశ్వర్ కళ్ళ నీళ్ళతో నుంచున్నాడు. "ఇప్పుడు ఏడ్చి ఏం ప్రయోజనం. పాప బ్రతికి ఉన్నప్పుడు మనం పట్టించుకోలేదు. ఇప్పుడు ఈ ఏడుపు ఎందుకు?" అన్నాడు ఈశ్వర్. "ఇదిగో ఈ దెప్పి పొడుపు వద్దు అన్నాను. మీ మూలంగా హర్షిత నన్ను ఇష్టపడేది కాదూ." అంది కోపంగా వాళ్ళ సంభాషణ వింటున్న ఆ స్కూలు ప్రిన్స్‌పాల్ సిస్టర్ "మీ మాటలు వింటూంటే నాకు చాలా సిగ్గుగా అనిపిస్తోంది. ఒక పక్క పిల్ల చనిపోయింది. మీరు ఇలా కొట్టుకుంటున్నారు. మీ ఈ ప్రవర్తన మూలంగానే మీ పాప మరణాన్ని కోరుకుంది. ఈ విషయం తను ఒక లెటర్‌లో రాసి ఆమె ఫ్రెండ్ చేతిలో పెట్టింది. లెటర్ చదివిన నేను నమ్మలేక పోయ్యాను. కాని ఇప్పుడు మిమ్మల్ని చూసిన తరువాత ఆ పసి మనస్సు మీద ఎంత గట్టి ముద్ర పడిందో అర్థం అవుతోంది" అంది. "ఏమిటి హర్షి లెటర్ రాసిందా? ఎక్కడ ఆ లెటర్" ఆత్రంగా అడిగాడు ఈశ్వర్ సిస్టర్‌ని "పూర్ గర్ల్! ఎంత మానసిక వేదనని అనుభవించిందో అర్థం అవుతోంది. ఒక పసి పాపని మానసికంగా బాధించిన కారణంగా మిమ్మల్ని జైలుకి పంపాలి అనిపిస్తోంది. పసి హృదయపురోదన, అమె మరణం కూడ మిమ్మల్ని మార్చలేకపోయింది. మీరు మీ మీ అహంలో కూరుకుపోయి మీ పిల్లల్ని చిన్న చిన్న సంతోషాలు కూడా ఇవ్వలేక పోయ్యారు. హర్షితని తల్లితండ్రుల ప్రేమ నుంచి దూరం చేశారు. నిజంగా మీలాంటి తల్లితండ్రులాంటి పేరెంట్స్‌కి జైలు కూడ చిన్నదే." అంత కోపంతో అంది సిస్టర్. సిస్టర్ మాటలకి కాంచన, ఈశ్వర్ చాలా లజ్జితులు అయ్యారు. కూతురి మరణం ముందుగానే వారిని మానసికంగా కృంగ దీసింది. కూతురి ఆ ఉత్తరంలో రాసిన ప్రతి అక్షరం సత్యం. అన్నింటికంటె ఎక్కువగా కాంచన మనస్సుని కదిల్చివేసింది.

"నిర్మల! మా అమ్మకి ఇప్పటికి వాళ్ళ అమ్మ ఒడి కావాలి. డాడీతో పోట్లాడి వెళ్ళి మా అమ్మమ్మ దగ్గర ఉంటుంది. నేను ఇంత చిన్న పిల్లని. నాకు అమ్మ అవసరం, ప్రేమ అవసరం అనే విషయం ఆమెకి అర్థం కాదు. ఏదైనా ప్రోబ్లమ్ వస్తే అమ్మకి అమ్మమ్మ ఉంది. కాని నాకు అమ్మ లేదు. ఉన్న ఆమె తన పార్టీలో బిజీ. డాడీ టూర్స్‌లో ఉంటారు. నేను ఇద్దర్ని మిస్ అవుతు ఉంటాను. ఐ యామ్ ఆల్ ఎలోన్ నిర్మి! ఆల్ ఎలోన్" ఆ మాటలు తన ఎదుట నుంచిని చెప్తున్నట్లు అనిపించింది కాంచనకి. భోరన ఏడ్చింది. ఎంత సిగ్గు చేటు చంటి పిల్ల నా బిడ్డ నా కోసం వెదుకుతుంటే నేను చిన్న చిన్న విషయాలకి కూడ అమ్మ దగ్గరకి పరిగెత్తాను. అమ్మ హర్షి! నన్ను క్షమించు. నా అహంలో పడి నిజంగానే నిన్ను నిర్లక్ష్యం చేశాను తల్లి! కాని ఈ తల్లికి నువ్వంటే ఎంత ప్రేమో నీకు ఎలా చెప్పేంది. ఈ ప్రపంచంలో నాకు నువ్వు తప్ప ఎవ్వరూ లేరమ్మ. కాని ఆ విషయం నా అహంతో నిన్ను నేను మర్చిపోయ్యాను. అమ్మ హర్షి నువ్వు నన్ను క్షమించి ఒకసారి నా దగ్గరికి రామ్మ! రా!" అని భోరున ఏడ్చింది కాంచన. ఈశ్వర్ కాంచనని పట్టుకుని ఏడుస్తూ ఉండి పోయ్యాడు.

"అమ్మ" హర్షిత పరుగున వచ్చి పేరెంట్స్‌ని చుట్టేసింది. హర్షితని చూసి తమ కళ్ళని తామే నమ్మలేక పోయ్యారు. 'హర్షి! నువ్వు!' అని ఆశ్చర్యానందాలతో కౌగిలించుకుంది కాంచన. అవును! మీ హర్షితే! 'మేం ఎంత చెప్పిన మీరు మీ మీ అహలన్ని, బలహీనలతలని వదులుకోలేరు. మారారు మీ ఈ ప్రవర్తన హర్షితని ఇంత చిన్న వయస్సులో ఆత్మహత్యకి ప్రేరేపించింది. నిద్ర మాత్రలు తెచ్చింది. మంచి నీళ్ళు అని బయటకి వెళ్ళింది. ఆమె ఫ్రెండ్ నిర్మల టీచర్‌కి హర్షిత

టాబెలెట్స్ చూపించింది. టీచర్‌కి అనుమానం వచ్చి హర్షిత వెనకే వెళ్ళి గుప్పెడు టాబెలెట్స్ నోట్లో వేసుకోబోతున్న హర్షితని తిప్పి క్లాసుకి తీసుకు వచ్చింది తరువాత నేను, టీచర్ బుజ్జగించి అస్సలు విషయం రాబట్టాం. నిర్మల వద్ద లెటర్ చూసి హర్షిత మనస్సు లోతు తెలుసుకున్నాను. మీకు బుద్ధి చెప్పటం చాలా అవసరం అనిపించింది. పిల్లని రక్షించాం. కాని ఆమెని తిరిగి అదే వాతావరణానికి పంపటం నాకు ససేమిరా నచ్చలేదు. మీలో ఎ ా రి ష త పట్ల ప్రేమని నిద్రలేపాలి. అందుకే ఈ షాక్ ట్రీట్‌మెంట్ ఇవ్వాల్సి వచ్చింది. అన్నారు సిస్టర్. "వ్వాట్?" అని ముందు ఆశ్చర్యవడ్డారు కాంచన, ఈశ్వర్. కాని తరువాత "రియల్ ఊయర్ వెరీ థ్యాంక్ ఫుల్ టూ యూ సిస్టర్. మీ ముందు చూపు వల్ల నా కుటుంబం, నా భవిష్యత్తు, ఆనందం నాకు హర్షిత రూపంలో తిరిగి ఇచ్చారు." అంది సిస్టర్ చేతులు పట్టుకుని కాంచన. "ఆఁ ఇంకో విషయం. చూడు! హర్షిత! చూశావా నీ పేరెంట్స్‌కి నువ్వంటే ఎంత ప్రేమో ఇంకెప్పుడు పిచ్చి ఆలోచనలు చెయ్యక బాగా చదువుకుంటాను అని మదర్ మేరీకి ప్రామిస్ చెయ్యి." అన్నారు సిస్టర్. "ప్రామిస్ మదర్ మేరీ! నేను బాగా చదువుకుంటాను. అమ్మనీ... డాడీని ఎప్పుడు బాధ పెట్టాను. ఐ ప్రామిస్ యూ మదర్ మేరీ" అంటుంది సంతోషంతో. కాంచన తనివి తీరనట్లు హర్షితని ఇంకా తన బాహు బంధంలోనే పెట్టుకుంది. "నాకు తెల్సు ప్రతి పేరెంట్‌కి వాళ్ళ సంతానం మీద ప్రేమ ఉంటుంది. వాళ్ళ సంపద వారి సంతానం, కాని ఈ విషయం పిల్లలకి అర్థం కాదు. హర్షితకి మేము నచ్చ చెప్పిన ఆ పాప పసి మనస్సుకి అర్థం కాదు. ఎప్పుడయితే ఆమెని కోల్పోయి, మీరు అవేదన పడ్డారో, ఆ వేదనని చూసి హర్షిత పసి మనస్సుకి మీ ప్రేమ అర్థం అయింది. మనస్సులో ఎన్నో దాగిన ప్రేమని పిల్లలు తెలుసుకోలేరు. పిల్లలు వాళ్ళకి అందించిన ప్రేమకే స్పందిసారు. వాళ్ళని మన ప్రేమకి స్పందించేలా మనం చెయ్యాలి. మన ప్రవర్తనతో వేఁన.. మీకు ఉన్నాం. మీరు మాకు ఎంతో అవసరం అనే విషయం వాళ్ళ అర్థం చేసుకోవాలి. అప్పుడు బంధాలు గట్టిపడతాయి. ఆత్మ హత్య అనే పిరికి ఆలోచనా వారి మనసుల్ని తాకదు. ఆనందంతో అన్ని పరిస్థితుల్లోను జీవించటానికి ప్రయత్నిస్తారు. మనం పంచిన ప్రేమతోనే మన సంరక్షణలోనే వాళ్ళు సంపూర్ణ ఆత్మ విశ్వాసంతో పెరుగుతారు. ఉత్తమ పౌరులు అవుతారు. సో లవ్ ఎవరి బడీ అండ్ షో ఇట్ ఆల్వో! ప్రేమించండి, ప్రేమ పంచండి. అది పంచితే పెరిగే సంపద" అన్నారు సిస్టర్ నవ్వుతూ. కాంచన, ఈశ్వర్ సిస్టర్ నవ్వులో నవ్వు కలుపుతూ "రియల్ సిస్టర్. మీరు చెప్పిన ఈ గుణపాఠం మేం జీవితాంతం గుర్తు పెట్టుకుంటాం పాటిస్తాం. మేం ప్రేమ ఇచ్చి చూస్తాం." అన్నారు హర్షిత అందరిని తన సంతోషపు కళ్ళతో చూస్తూ 'ఐ టూ! సిస్టర్!" అంది.



❋